THE NEW INDIAN EXPRESS

## VNR, Oakland Varsity Sign MoU

The city-based VNR Vignana Jyothi Institute of Engineering and Technology has entered into an MoU with Oakland Univeristy School of Engineering and Computer Sciences, Rochester, Michigan, USA, to have cooperation in dual degree, faculty exchange and joint research programmes in robotics and advanced automation, data science, bio-medical, joining technology, nano technology, autism etc.

ANDHRA JYOTHI

## ఓక్‌లాండ్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న వీఎన్‌ఆర్ విజ్ఞాన్‌జ్యోతి కళాశాల

దుండిగల్: నగరశివారు బాచుపల్లిలోని వీఎన్‌ఆర్ విజ్ఞాన్‌జ్యోతి ఇంజనీరింగ్ కళాశాల మరింత మెరుగైన విద్యను అందించేందుకు అమెరికాకు చెందిన ఓక్‌ల్యాండ్ యూనివర్సిటీ(స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్)తో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. విద్యారంగంలో సహకారం, డ్యూయల్ డిగ్రీ, ఫ్యాకల్టీ ఎక్స్చేంజ్, పరిశోధన అనే అంశాలతో కూడిన అవగాహన పత్రంపై వీఎన్‌ఆర్ పరిశోధన అభివృద్ధి డీన్ డాక్టర్ సుబ్బానందరావు, ఓక్‌ల్యాండ్ యూనివర్సిటీ డీన్ డాక్టర్ లోయే చమ్రాలు సంతకాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇక వీఎన్ ఆర్ కళాశాలలో నాలుగు సంవత్సరాలు ఇంజనీరింగ్ చదివిన విద్యార్థులు, మరో ఏడాది ఓక్‌ల్యాండ్ యూనివర్సిటీలో చదివితే ఎంఎస్ డిగ్రీ పొందే అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్‌జ్యోతి జనరల్ సెక్రటరీ డీఎన్ రావు, ప్రిన్సిపాల్ సీవి నాయుడు, పరిపాలనాధికారి జేఎం నాయుడు పాల్గొన్నారు.

NAMASTHE TELANGANA

## ఓక్‌లాండ్ యూనివర్సిటీతో వీఎన్‌ఆర్ ఒప్పందం

దుండిగల్: ఇంజినీరింగ్ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించే దిశగా వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల ముందడుగు వేసింది. ఈ నేపథ్యంలో సోమవారం అమెరికాలోని ఓక్‌లాండ్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు కళాశాల యజమాన్యం పేర్కొంది. విద్యారంగంలో పరస్పర సహకారం, ఒకే సమయంలో రెండు డిగ్రీలు, ప్యాకల్టీ మార్పిడి, పరిశోధన అనే అంశాల మార్పిడిపై ఓక్‌లాండ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్, వీఎన్‌ఆర్ విజ్ఞాన జ్యోతి కళాశాల ప్రతినిధులు ఒప్పంద పత్రంపై సంతకాలు చేశారు. వీజేఈటీ డీన్ డాక్టర్ సుబ్బానంద రావు, ఓక్‌లాండ్ వర్సిటీ డీన్ డాక్టర్ లోయే చంమ్రాలు సంతాకాలు చేశారు. వారు మాట్లాడుతూ వీఎన్‌ఆర్ వీజేఈటీలో నాలుగేళ్ల ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులు మరో ఏడాది ఓక్‌లాండ్ యూనివర్సిటిలో చదివితే సదరు విద్యార్థికి ఇంజినీరింగ్ డిగ్రీతో పాటు ఎంఎస్ డిగ్రీ పొందే అవకాశం ఉంటుందన్నారు.

SURYA

## అవగాహన కుదుర్చుకున్న విఎన్‌ఆర్ విజెఐఇటి

దుండిగల్,మేజర్‌న్యూస్: కుత్బుల్లాపూర్ మండల పరిధిలోని విఎన్‌ఆర్ విజెఐఇటి ఇంజనీరింగ్ కళాశాలలో తమ విధ్యార్థులకు మెరుగైన విధను అందించేందుకు అమెరికాకు చెందినఓక్ ల్యాండ్ యూనివర్‌సిటీతో అవగాహన కుదుర్చుకుందని విజ్ఞానజ్యోతి ఇంజనీరింగ్ కళాశాల ప్రధాన కార్యదర్శి డిఎన్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధ్యారంగం సహకారంతో రెండు డిగ్రీలు ఫాకెల్టీ పరిశోధన అనే అంశంపై ఓకాలాండ్ యూనివర్‌సిటీ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్‌తో ఒక అవగాహన కుదుర్చుకొని అవగాహన పత్రంపై సంతకం చేయడం జరిగిందని అన్నారు. దీనివల్ల విఎన్‌ఆర్ విజెఐటి ఇంజనీరింగ్ చదివిన విధ్యార్థులు నాలుగు సంవత్సరాలు ఇంజనీరింగ్ చదివి, మరో సంవత్సరం ఓకాలాండ్ యూనివర్‌సిటీలో చదివితే విధ్యార్థులకు ఇంజనీరింగ్‌తో పాటు ఎమ్ఎస్ డిగ్రీ పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. విధ్యార్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిడి.నాయుడు, అడ్మినిస్ట్రేటివ్ ప్రొఫేసర్ జెఎన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

EENADU

## ఓక్‌ల్యాండ్ వర్సిటీతో వీఎన్‌ఆర్ ఒప్పందం

నిజాంపేట: బాచుపల్లిలోని వీఎన్‌ఆర్ విజ్ఞాన్‌జ్యోతి ఇంజినీరింగ్ కళాశాల యాజమాన్యం అమెరికాకు చెందిన ఓక్‌ల్యాండ్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు సోమవారం రెండు సంస్థల ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఇందులో భాగంగా అధ్యాపకుల బోధన, పరిశోధన తదితర అంశాల్లో ఒకరికి ఒకరు సహకరించుకుంటారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు మరింత మెరుగైన విద్యనందించేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ప్రతినిధులు పేర్కొన్నారు.